# స్టుడియో - - - - - - వార్తలు

**పార్వతి**

డిసెంబరు 10 వ తేదీన రిలీజు చేస్తారట.

★

**సత్యభామ**

రిహార్సిల్సు చాలజోరుగా సాగుతున్నాయి.

★

**పత్ని**

షూటింగు వడివడిగా జరుగుతూంది న్యూటోన్‌లో.

★

**పోతన**

ప్రారంభోత్సవమైంది వేల్ పిక్చర్సులో. నాగయ్య, మాలతి, నటిస్తారు.

★

**భాగ్యలక్ష్మి**

6 వ తేదీన రేణుకా పిక్చర్సు వారి 'భాగ్యలక్ష్మి' నామకరణం జరిగింది. ఇందులో నాగయ్య మాలతి అభినయిస్తారు.

దర్శకుడు: పి. పుల్లయ్యగారు.

★

**ఘరానా దొంగ**

రెడ్డిగారి 'ఘరానా దొంగ' డిసెంబరులో షూటింగు చాలచురుకుగా జరుగుతూంది. 'అమృతహసం' కూడా 'ఘరానాదొంగ' తో వస్తుందట.

★

**చంద్రావళి:**

కృష్ణజీవితానికి సంబంధించిన చిత్రాన్ని తీయడానికి నిశ్చయించిన స్టార్ కంబైన్సువారు వేల్ పిక్చర్సులో ప్రారంభోత్సవం జరిపారు.

ప్రస్తుతం మైనూరు రాజా తాతగారు రచించిన 'చంద్రావళి' నాటకంలోని కథాంశాన్ని అనుసరించే ఈటాకీ తయారవుతుందని టాక్. ఈ చిత్రంలో జి. వెంకటేశ్వరరావు, సూర్యకుమారి వగైరా నటిస్తారు. డైరక్టరు హెచ్. వి. బాబు.

★

రాజాజీ "పార్వతి":-మద్రాసు మాజీప్రధాని సి. రాజగోపాలాచారిగారు మొన్న వేల్లూరు జైల్లో వ్రాసిన 'పార్వతి' కధను "నవయుగ చిత్రపల్" వారు ఫిల్ము తయారుచేయడానికి నిశ్చయించారట.

ఈచిత్రానికి దర్శకుడు జానాడరుప్.

★

**సుమతి:**

శ్రీ రాజరాజేశ్వరి పిక్చర్సువారి 'సుమతి' ప్రారంభోత్సవం 14-11-41 తేది మధ్యాహ్నం వైభవంగా జరిగింది. శ్రీనివాసన్ గారు ప్రారంభించారు. శుభమస్తు!

---

## యుద్ధనిధికి లాటరీ టిక్కెట్లు కొనగూడదు.

యుద్ధనిధికి గా మున్సిపాలిటీలుగాని, జిల్లాబోర్డులుగాని, ఇతర పంచాయతీబోర్డులుగానీ విరాళములుగా ఇవ్వవచ్చునుగాని లాటరీ టిక్కెట్ల రూపమున కొనగూడదని గవర్నమెంటువారు తెలియచేసిరి.

---

## వేగూరు కూలీలసమ్మె

లాఠీచార్జి, 7 గురు స్త్రీలకు దెబ్బలు


ఇద్దరుస్త్రీలకు బయినెట్ పోట్లు

11 తేది సాయంత్రం 5 గం॥లకు గ్రామమున సబ్ పికదండోరా వేయించాడట. "కలెక్టరు లాఠీచార్జికి పుత్తర్వుయిచ్చాడు. పరిశోత ప్రారంభిస్తున్నాము అడ్డమువచ్చేవాండ్లు రండి" అని పొన్నలూరు రమణారెడ్డిగారి తాలూకా కేసరి కోత దండోరావేసినతర్వాత సాయంత్రం 5 గం॥ లకు ఎక్కడనుండో వచ్చిన 12 మంది కూలీలతో పరిశోత ప్రారంభించారు. 7 గురు కానిస్టేబిల్సు వీరికి సహాయమున్నారు. సమ్మెకూలీల పక్షంలో కొందరుస్త్రీలువెళ్లి బైటవుండి పరిశోతకుదిగిన కూలీలను బ్రతిమాలుతున్నారు. ఇంతలో పోలీసులు లాఠీచార్జిచేశారు. 7 మంది స్త్రీలకు దెబ్బలు, ఇద్దరుస్త్రీలకు బయినెట్ పోట్లు తగిలినవి. వీరిని నెల్లూరుకు తీసుకవచ్చి చికిత్సచేయించి సర్టిఫికేట్లు పొందిరి.

లాఠీచార్జికి ఉత్తర్వు కలెక్టరుయివ్వడం ఏమిటో? మునసబున్నూ, పార్టీదారున్నూ అయిన పొన్నలూరు రమణారెడ్డిగారే అడ్డము వచ్చే వాళ్ళుంటే రమ్మనమని దండోరా వేయించడమేమిటి? తగువుకు పిలవడంగాకుంటే సాయంత్రం 5 గం॥లకు పరిశోత ప్రారంభించడమేమిటి? దూరంగావుండి శాంతంగా బ్రతిమాలే స్త్రీలను లాఠీచార్జి చేయడమేమిటి? పెద్దఅధికార్లు లేకుండా కానిస్టేబిల్సుకే సర్వాధికారాలు యివ్వడమేమిటి? ఇదంతా స్వయంరాజా, స్వయం మంత్రి అన్నట్లున్నదే? అధికార్లు విచారిస్తారా?

—ఓ. వి.

---




## దర్శి తాలూకా - - - - - - - - - కంచెల గలాటా

గురప్పనాయుడి జయము.

దర్శి తాలూకాలో యీ కంచెలు పాడావిడి జాస్తిగా వుంది. ప్రతిచోట యేస్టేటువారు గ్రామస్తులను పిలిచిసి పోటీలు పెట్టించి యిజారాకు పాడిస్తూవున్నారు. కొన్నిచోట్ల కలుసుబడి, ధనము యిచ్చిన్ని గలవారలకే కంచెల నిస్తూ రైతుల యిబ్బందులను యినుమడిస్తున్నారు. ఇం దివరలో నెల్లూరుజిల్లా రైతుసంఘమువారి కిన్ని యేస్టేటుకు జిల్లా కలెక్టరు ద్వారా రాజీ జరిగి "ఏ గ్రామ కంచెలు ఆగ్రామస్థులకే యివ్వ తీర్మానించుకొన్నారు" కాని యిప్పుడా రాజీ భగ్నమైంది. యిప్పుడేకాదు 7, 8 సంవత్సరాల నుండే ఈప్రాంతంలో అదిఅమల్లో లేదు. వారికి ఎలెక్షనుల్లో సహాయము చేస్నవారికి, వారితో కాటు ప్రజల పీడించేవారికి, కుల బంధువులకు- యిలాటి వారలకే యితర గ్రామాదుల కంచెలిస్తు యికేముంది రైతులగోడు. యీ సంవత్సరము యీక్రిందికంచెలన్ని టిని యీతాలూకా జిల్లాబోర్డు మెంబరు, చెలమవారు, భాగ్యవంతులు అయిన శ్రీ పోతవరము కాపురస్థులు పొట్లపల్లి గురప్పనాయుడుగారికి (1) తేకవకొండ (యీకంచె తగాదాలోనే బ్రంహాండమైన క్రిమినల్ కేసు శ్రీ గురప్పనాయుడుగారికి, రైతులకు రైటింగు జరిగి కోర్టులకెక్కి వేలు వేలు ఖర్చుయి ఆఖరుకు రైతుల కనుకూలమైంది) (2) పెద్దవరము (3) మల్లాయపాలెం (4) పోతవరము (5) తిమ్మాయపాలెం వగైరా కంచెలన్నిటిని యిచ్చారు. దేవారము కంచె కూడా నాయుడుగారు పక్కాసారిగా రు 50/- పెంచారు కాని ఆగ్రామస్థులు నాయుడుగారికిస్తే నాకు చాలా బాధలు కలుగుతవి. పోయిన్న సంవత్సరపు మొత్తానికే మాకు యివ్వమంటే నాయుడుగారు హెచ్చు రు 50-0-0 పాడినందున్ను ఆల్లా వీలు కాదని కోట తహసిల్ దారుగారు నాయుడుగారి కివ్వమని వ్రాశారట, రైతుల ఆక్షేపణ యింత వరకు వినలేదు. విచారణలేదు, ఏగ్రామములో నుండే సాధక బాధకాలు, ఆచారాలు ఆగ్రామస్థులకు తెలుస్తవిగాని పరాయి వారికెలా తెలుస్తవి. ఎక్కడనో 7, 8 మైళ్ళలో వున్న నాయుడిగారి కెందుకు యీకంచెలగోల - వారూ కాంగ్రెసు అభ్యర్థి కారా? అప్పుడే కొన్నిచోట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, భయము బయలుదేరింది. ప్రజాభిప్రాయాన్ని గమనించకుంటే ఏమౌతుంది, వాయు కులకు, ఎస్టేటుకు...?

—రావిపాటి మహానందిరాజు.

---

## కృత్రిమ మేఘములు.

పూనాలో కృత్రిమ మేఘములను తయారు చేయుటకుగా కరవారి సహన మేఘముల ఫోటోలను అప్పటికప్పుడు తీయుచున్నారు. పరిశోధక శాలలలో కొన్ని సత్సరములుగా కృత్రిమ మేఘములు తయారుచేయబడు చున్నవి. సహజ వాతావరణమువలె వాతావరణము కల్పించి ఆ మేఘచలనమును లిఖించుచున్నారు. ఆలాటి కృత్రిమ మేఘములకును సహజ మేఘములకును అంత వ్యత్యస్తము కనబడుటలేదు.

---

భారతీయ పరిశ్రమాభివృద్ధి పరిశోధనలకొరకు సంవత్సరమునకు 10 లక్షల చొప్పున 5 సంవత్సరములవరకు ఇండియా గవర్నమెంటువారు శాంక్షన్ చేసినారు.

---

Printer Publisher and Editor: N. V. RAMANAIDU, Zamin RyotPower Press, 168 Danduvari St, Nellore.